www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 7 డిసెంబర్ 2024

5

తూర్పుగోదావరి

మల్లవరం మాజీ సర్పంచ్ రాజేశ్వరి మృతి

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలోని మల్లవరం మాజీ సర్పంచ్ కోడూరి రాజేశ్వరి(81) శుక్రవారం మృతి చెందారు. ఆమె భర్త కోడూరి రంగారావు టిడిపి మండల అధ్యక్షునిగా సేవలందించారు. వీరు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసి మంచి గుర్తింపు పొందారు. ఆమెకు ఒక కుమార్తె ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆమె కోడలు లక్ష్మీసుభాషిణి సర్పంచ్‌గా పనిచేశారు. ఆమె కుమారుడు కోడూరి కాశీ గంగాధర్‌రావు ఉపసర్పంచ్ ఉన్నారు. రాజేశ్వరి మతి పట్ల గ్రామస్తులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు సంతాపం తెలిపారు.

సంకల్ప్ లక్ష్యం నెరవేరేనా?

- ఇంటర్ విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం పెంపునకు విద్యాశాఖ కసరత్తు
- వేధిస్తున్న పర్మినెంట్ లెక్చరర్ల కొరత

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ప్రభుత్వం జూనియర్ కాలేజీల్లో ఉత్తీర్ణతా శాతం పెంపే లక్ష్యంగా ప్రభుత్వ ఆదేశాలతో ఇంటర్మీడియెట్ విద్యా మండలి రూపొందించిన సంకల్ప్-2025ను బాలారిష్టాలు వెంటాడుతున్నాయి. ఓవైపు లెక్చరర్ల కొరత, మరోవైపు సిలబస్ పూర్తికాకపోవడం వంటి సమస్యలు నెలకొన్నాయి. ప్రైవేట్, కార్పొరేట్ కాలేజీల్లో ఇప్పటికే ఇంటర్మీడియెట్ సిలబస్ పూర్తి చేసి రివిజన్ టెస్టులతో విద్యార్థులను ఫైనల్ పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. అదే విధంగా ప్రభుత్వ కాలేజీల్లోనూ ఈ నెల 1వ తేదీ నుంచి జిల్లాలో సంకల్ప్-2025ను ప్రారంభించారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రభుత్వేతర కాలేజీలు మొత్తం 125 ఉన్నాయి. వీటిలో ప్రభుత్వ జూనియర్ కాలేజీలు 16, ఎయిడెడ్ 2, సోషల్ వెల్ఫేర్ కాలేజీలు 6తో పాటు హైస్కూల్ ప్లస్ మరో 23 కాలేజీలు కలిపి మొత్తం 47 కాగా మిగిలినవి 78 కాలేజీలను ప్రయివేటు, కార్పొరేట్ కళాశాలలు

నిర్వహిస్తున్నాయి. గత ఏడాది ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో పాస్ పర్సంటేజీ ఘననీయంగా పడిపోయిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో విద్యార్థులు ప్రయివేటు, కార్పొరేట్ కాలేజీలను ఆశ్రయించారు. ఆయా కాలేజీలలో అత్యధిక ఫీజులు చెల్లించలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

జిల్లాలో జూనియర్ ఇంటర్‌లో 23,530 మంది విద్యనభ్యసిస్తుండగా, ద్వితీయ సంవత్సరం 20,880 మంది విద్యనభ్యసిస్తున్నారు. వీరిలో ప్రభుత్వ, ఎయిడెడ్, ఇతర సంక్షేమ విభాగాల నిర్వహణలోని కాలేజీలలో మొత్తం 8,444 మంది విద్యార్థులు ఇంటర్ విద్యను అభ్యసిస్తున్నారు. వీరిలో ప్రథమ సంవత్సరం ఇంటర్మీడియెట్ విద్యార్థులు 4,733 మంది, ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియెట్ విద్యార్థులు 3,711 మంది ఉన్నారు. ఈ లెక్కన కేవలం 20 శాతం మంది మాత్రమే ప్రభుత్వ ఎయిడెడ్, సంక్షేమ కాలేజీలలో విద్యనభ్యసిస్తున్నారు. 80 శాతం మంది విద్యార్థులు కార్పొరేట్, ప్రైవేట్ కాలేజీలలో విద్యనభ్యసిస్తున్నారు. 2024 మార్చి పరీక్షల ఫలితాల్లో మొదటి సంవత్సరం ఇంటర్మీడియెట్ విద్యార్థులు 75 శాతం మంది పాస్ పర్సంటేజీ నమోదు కాగా, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 85 శాతం సాధించారు. రాష్ట్ర స్థాయిలో జిల్లాకు 5వ స్థానం లభించింది.

తాజా విధానం ప్రకారం కేర్ టేకర్ విధానం అమల్లోకి తెచ్చారు. విద్యార్థులను ఎ, బి, సి కేటగిరీలుగా విభజించారు. బి, సి కేటగిరీ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు జరగుతున్నాయి. తాజా విధానంతో తరగతుల పనివేళలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటలకు పరిమితం చేశారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ స్టడీ అవర్స్‌గా నిర్వహిస్తున్నారు. ప్రతి లెక్చరర్‌కు కాలేజీలో విద్యార్థుల సంఖ్య ఆధారంగా కేటాయింపులు జరిపారు. అయితే జిల్లాలో కేవలం 173 మంది మాత్రమే లెక్చరర్లు ఉన్నారు. వీరిలో రెగ్యులర్ టీచర్లు 75 మంది కాగా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ లెక్చరర్లు 86 మంది గెస్ట్ లెక్చరర్లు 12 మంది ఉన్నారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా ప్రతి లెక్చరర్‌కు కనిష్టంగా 20 నుంచి గరిష్ఠంగా 80 మంది చొప్పున విద్యార్థులను కేటాయించారు. దీంతో అయోమయ పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ కాలేజీలో ఖాళీ లెక్చరర్ల పోస్టులు భర్తీ చేయాలనిహైస్కూల్ ప్లస్‌లపై పర్యవేక్షణ పెంచాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

సంకల్ప్ -2025 ప్రణాళికా బద్ధంగా అమలు

ఇంటర్మీడియెట్ విద్యార్థుల నూటికి నూరు శాతం పాస్ పర్సంటేజీ లక్ష్యంగా ప్రభుత్వం ఆదేశాల మేరకు సంకల్ప్-2025ను ప్రణాలికా బద్ధంగా అమలు చేస్తున్నాం. ప్రతి రోజూ మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకూ స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నాము. ప్రతి లెక్చరర్‌కు విద్యార్థులను కేటాయించడంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాము. ఈ నెలాఖరు నాటికి సిలబస్‌ను పూర్తి చేయనున్నాము.

- జిఎస్ఎల్‌వి నర్సింహం, ఆర్ఐఒ తూర్పుగోదావరి జిల్లా

నల్ల జెండాలతో నిరసన తెలుపుతున్న అస్సాగో బాధితులు

సమస్యలను పరిష్కరించాలి

- హక్కులకు విఘాతం కల్పించడం తగదు
- విలేకర్ల సమావేశంలో అస్సాగో కంపెనీ బాధితులు

ప్రజాశక్తి-గోకవరం

అస్సాగో కంపెనీ వల్ల తాము ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, శాంతియుతంగా నిరసన తెలియజేసే హక్కుకు అధికారులు విఘాతం కల్పించడం తగదని బాధితులు వాపోయారు. మండలంలోని గుమ్మళ్లదొడ్డి గ్రామంలో అస్సాగో బాధితులు శుక్రవాం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు మాట్లాడారు. గ్రామంలో తాము ఎదుర్కొంటున్న సమస్యల్ని శాంతియుతంగా పోస్టర్ల రూపంలో తెలియజేసే పౌర హక్కులకు కూడా అధికారులు విఘాతం కలిగించడం చాలా దారుణం అన్నారు. తమ గ్రామంలో ఏర్పాటు చేసిన కంపెనీ వల్ల తాము అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. వాటికి పరిష్కారం చూపని అధికారులు, గంటల వ్యవధిలోనే పోస్టర్లను తొలగించడం దారుణం అన్నారు. తాము కంపెనీ వల్ల పడుతున్న ఇబ్బందులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో 144 సెక్షన్ అమల్లో ఉండగా, కంపెనీ యాజమాన్యం నిర్వహిస్తున్న కార్యక్రమాలకు అధికారులు ఎలా అనుమతులు ఇచ్చారని ప్రశ్నించారు. ఆంక్షల్ని ఇదే గ్రామంలో ఉన్న కంపెనీపై కాకుండా కేవలం గ్రామస్తులకే పరిమితం చేస్తున్నారన్నారు. బాధితులపై ఆంక్షలు ఆపి, సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈనెల 28న గ్రామంలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటుకు అధికారులు అనుమతులు ఇవ్వాలన్నారు. దీనిపై త్వరలో అధికారులకు దరఖాస్తు చేయనున్నట్లు బాధితులు తెలిపారు. కంపెనీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నల్లజెండాలతో బాధితులు నిరసన తెలిపారు. ఈ సమావేశంలో అస్సాగో కంపెనీ బాధితులు, స్థానిక మహిళల పాల్గొన్నారు.

మహిళల పట్ల తప్పుగా ప్రవర్తిస్తే చర్యలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

మహిళల పట్ల తప్పుగా ప్రవర్తించిన వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని, వారిపై కఠిన చర్యలు తప్పవని రాజమహేంద్రవరం సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ హెచ్చరించారు. మహిళా రక్షక్ ఎస్ఐతో కలిసి శుక్రవారం ఆదిత్య డిగ్రీ కళాశాలలో 'మీ భద్రత - మా బాధ్యత' కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళల రక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. మహిళా రక్షక్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఈ ఐదు నెలల్లో 70 శాతం పరిస్థితి అదుపులోకి వచ్చిందని చెప్పారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేశామని, 60 మందిపై గంజాయి కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. తాను అసెంబ్లీలో కూడా ఈ సమస్యపై మాట్లాడానని తెలిపారు. ఏవైనా సమస్యలు తలెత్తితే మహిళా రక్షక్‌కు ఫోన్ చేయాలని చెప్పారు. వైసిపి పాలనలో పరిశ్రమలు వెనక్కి వెళ్ళి పోయాయని, ఇప్పుడు తిరిగి వస్తున్నాయన్నారు. రాజమండ్రికి కూడా స్టార్టప్ కంపెనీలు వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్

ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళశాలలో ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఇంటర్ కాలేజియేట్ పురుషుల ఫుట్‌బాల్ పోటీలు ఘనంగా ప్రారంమయ్యాయి ఈ పోటీలకు ఆర్గనైజింగ్ చైర్మన్‌గా కళాశాల ప్రిన్సిపల్ రామచంద్ర వ్యవహరించారు వివిధ కళాశాలలకు చెందిన ఆరు జట్లకు చెందిన 90 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా నన్నయ యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సుధాకర్ హాజరై మాట్లాడారు. క్రీడలు మానసిక స్థయిర్యాన్ని ఇస్తాయన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలు ఎదుర్కోవడంలో క్రీడలు ఎంతగానో తోడ్పాతాయన్నారు. విశిష్ట అతిథి అలుమిని ప్రసిడెంట్ ముల్లా మాధవ్ మాట్లాడుతూ ఇలాంటి క్రీడా పోటీలు కళాశాలలో జరగడం హర్షణీయమనఆనరు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎం.ప్రసాద్, పీడీ పివివిలక్ష్మి, టి.విజయ్, తదితరులు పాల్గొన్నారు.

అవార్డు అందుకుంటున్న ఫణి కిషోర్

'శార్వాణి'కి ఎక్స్‌లెన్స్ అవార్డు

ప్రజాశక్తి - గోపాలపురం

స్థానిక శార్వాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు నేషనల్ వైడ్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు దక్కడపై స్కూల్ డైరెక్టర్ రాపాక ఫణి కిషోర్ హర్షం వ్యక్తం చేశారు. బ్రెయిన్ ఫీడ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక శర్వాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ 2024-25 సంవత్సరానికి ఈ అవార్డును అందుకుంది. హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో సర్వేపల్లి రాధాకృష్ణ ఫంక్షన్ హాల్లో జరిగిన వేడుకలో విద్యా సంస్థ డైరెక్టర్ రాపాక ఫణి కిషోర్ ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఫణి కిషోర్ మాట్లాడుతూ స్కూలు ప్రారంభం నుంచి విద్యారంగంలో తన ప్రత్యేకతను చాటుకుంటూ ముందుకు వెళుందన్నారు. ఉత్తమ విద్యార్థులుగా తీర్చి దిద్దడంలో శర్వాణి స్కూల్ చక్కటి పాత్ర పోషిస్తోందన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన నాణ్యత ప్రమాణాలతో విద్యను అందించేందుకు విద్యాసంస్థ యాజమాన్యం, ఉపాధ్యాయులు ఎంతో శ్రమిస్తున్నారని తెలిపారు. టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రుల సహకారంతోనే ఈ అవార్డు సాధ్యమైంద న్నారు. భవిష్యత్తులో కూడా విద్యారంగంలో మరింత ఉత్తమైన బోధన అందిస్తామన్నారు.

అంబేద్కర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - యంత్రాంగం

అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయనకు పలువురు ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. **రాజమహేంద్రవరం** గోకవరం బస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి రాజమహేంద్రవరం సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి వాసు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్‌సి, ఎస్‌టి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాళ్లూరి బాబు రాజేంద్రప్రసాద్, కోరుకొండ చిరంజీవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే మాజీ ఎంపీ మార్గాని భరత్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే ప్రజాస్వామ్యం వర్ధిల్లే విధంగా రాజ్యాంగం రచించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కే చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు. ఆర్ట్స్ కళాశాలలో అంబేద్కర్ విగ్రహానికి నన్నయ యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సుధాకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రామచంద్ర, అధ్యాపకులు డాక్టర్ జె.సురేష్, వైస్ ప్రిన్సిపల్ డివిఎస్.శ్రీరామమూర్తి, ఐక్యు, ఎసి కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎ.అన్నపూర్ణ తదితరలు పాల్గొన్నారు. **రాజమహేంద్రవరం రూరల్** బొమ్మూరు గ్రామం రాజవోలు రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బొమ్మూరు వెంకటగిరి కొండ అంబేద్కర్ యూత్ అధ్యక్షులు వడ్లమూరి రాము మాట్లాడారు. అంబేద్కర్ అందరివాడు అన్నారు. అలాగే ధవళేశ్వరం క్వారీ కెనాల్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి గూటం రాజు, నంబురి రవి ఆధ్వర్యంలో పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డిసిసిబి మాజీ చైర్మన్ ఆకుల వీర్రాజు, జి.దేవకుమార్, చదలవాడ సుధాకర్, కిషోర్, డాక్టర్ సిహెచ్.సత్యగిరి, పి.రామస్వామి, జి.కిరణ్, పి.దేవి తదితరులు పాల్గొన్నారు. **చాగల్లు** మెయిన్ బజారులో బహుజన రచయితల వేదిక రాష్ట్ర కన్వీనర్ కవి నేలపూరి రత్నాజీ, మాల సంక్షేమ ప్రెసిడెంట్ వార రాజు, వైస్ ప్రెసిడెంట్ కంచుమర్తి చిన్న సుబ్బారావు, సాదే అంబేద్కర్, ఆటో యూనియన్ వర్కర్స్ పాల్గొని అంబేద్కర్‌కు నివాళులర్పించారు. **ఉండ్రాజవరం** మండల వ్యాప్తంగా అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. దమ్మెన్ను పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గురజర్ల వీరవెంకటసత్యనారాయణ, కార్యదర్శి శ్యామల సంధ్యారాణి, వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రసాద్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ దుర్గారావు, సర్వేయర్ జయకృష్ణ, వెలగదుర్రులో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పి.పద్మారావు, వి.జయరాజు తదితరుల ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి సభలు జరిగాయి. **నిడదవోలులో** జై భారత్ సామాజిక విప్లవ రణభేరి రాష్ట్ర అధ్యక్షులు పిల్లి డేవిడ్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లి సురేష్‌కుమార్, రాజా రామ్మోహన్, గ్రీష్మ కుమార్, ఉర్ల హరికృష్ణ, ఉసురుమర్తి సూరిచ, కె.అమ్మిరాజు, ఎం.భద్రం, తదితరులు పాల్గొన్నారు. **కడియం** వైసిపి కన్వీనర్, జేగురుపాడు సర్పంచ్ యాదవ సతీష్ చంద్ర స్టాలిన్ ఆధర్యంలో జేగురుపాడులో అంబేద్కర్ వర్ధంతి జరిగింది. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అంబేద్కర్‌ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఆయన బాటలో పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు ఆకుల సుధాకర్, ఎంపిటిసి మాజీ సభ్యులు నాగిరెడ్డి వీర శివాజీ, పాలపర్తి ప్రకాష్ కుమార్, ఫిషర్ మెన్ సొసైటీ అధ్యక్షులు సాకా కిరణ్, మాజీ అధ్యక్షుడు బళ్ల అన్నవరం, అంబేద్కర్ యువజన విభాగం నాయకుడు మద్దుకూరి గోపి తదితరులు పాల్గొన్నారు. **గోకవరంలో** అంబేద్కర్ అభ్యుదయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ 68వ వర్ధంతి నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు అంబటి అబ్రహాం, నాయకులు వరసాల ప్రసాద్, మడికి మైనర్ బాబు, బిజ్జి రాజు, అల్లాడి వీర్రాజు, నాగరపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు. **గోపాలపురం** మండలం పెద్దాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కాకి పోసియ్య అధ్యక్షతన అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. హెచ్ఎం మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా, న్యాయ శాస్త్ర నిపుణుడిగా, ఆర్థిక వేత్తగా, సంఘ సంస్కర్తగా, తొలి కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా ఆయన పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ వరిగేటి గోవిందరాజు, ఉపాధ్యాయులు సలపల రాజశేఖర్, జగతా శ్రీనివాస్, సిఆర్‌పి కొయ్య నాగరాజు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు పూలమాల వేస్తున్న ఎంఎల్ఎ ఆదిరెడ్డి వాసు

గోకవరంలో...

ఆర్ట్స్ కళాశాలలో...

చాగల్లులో...

ధవళేశ్వరంలో...

కడియంలో...



పేరెంట్స్ మీట్‌ను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ఈనెల 7న నిర్వహిస్తున్న మెగా పేరెంట్-టీచర్స్ సమావేశాలను విజయవంతం చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి పిలుపునిచ్చారు. ఆమె మాట్లాడుతూ పేరెంట్స్ కమిటీ సమావేశాల్లో తల్లి తండ్రుల భాగస్వామ్యం ద్వారా విలువైన సూచనలు, సలహాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యా ప్రమాణాల స్థాయిని మెరుగుపరిచి నాణ్యమైన విద్య అందించేందుకు తీసుకోవా ల్సిన చర్యలను విద్యార్థుల తల్లితండ్రులు, ఉపాధ్యాయులు చర్చించుకోడానికి 'మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం' సరైన వేదికన్నారు. విద్యా హక్కు చట్టం, జాతీయ విద్యా విధానంలో ప్రభుత్వ పాఠశాల ద్వారా నాణ్యమైన విద్యా అందించేందుకు విద్యా ప్రమాణాల స్థాయి పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ఎన్నో చర్యలు తీసుకుంటున్నాయన్నారు. వాటిల్లో ఈ సమావేశాలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల స్థాయిని మెరుగుపరచడానికి సూచనలు ఎంతో దోహదపడయన్నారు.

తూర్పుగోదావరి జిల్లాలో 988 ప్రాథమిక, ఉన్నత, రెసిడెన్షియల్, గిరిజన ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయన్నారు. వాటన్నింటిలోనూ ఈనెల 7వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు సమావేశాలు ప్రారంభమవు తాయన్నారు. ముందుగా విద్యార్థుల తల్లితండ్రులను, పూర్వ విద్యార్థులను, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులను, తదితరులను సమావేశానికి స్వాగతం పలుకుతారన్నారు. అనంతరం విద్యార్థుల సమగ్ర ప్రగతిపై తల్లితండ్రులతో చర్చించి, తీసుకోవాల్సిన చర్యలపై ఉపాధ్యా యులతో చర్చిస్తారన్నారు. అతిథుల ప్రసంగాలు, ఆహ్వానితులతో అభిప్రాయ సేకరణ ఉంటాయన్నారు. అనంతరం అందరూ డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంలో సహపంక్తి భోజనం చేస్తారన్నారు. 'మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం' నకు సంబంధించి విద్యార్థులే స్వయంగా ఆహ్వాన పత్రికలు తయారు చేసి తల్లితండ్రులకు అందజేస్తున్నారన్నారు. 'మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం' ఒక పండుగ వాతావరణంలో ఆత్మీయ సమావేశంలా నిర్వహించి, పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ మధుర స్మృతిలా నిలిచేలా విద్యా శాఖాధికారులు చర్యలు తీసుకున్నారనానరు. సమావేశానికి సంబందించిన ప్రతీ ఒక్కరూ హాజరు కావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రతీ అసెంబ్లీ నియోజక వర్గంలోని 5 పాఠశాలలను గుర్తించి, ఆ పాఠశాలల్లోని విద్యార్థులు అందరికీ వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు.విద్యార్థులకు హెల్త్ కార్డులు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వం నిర్దేశించిన బ్యాక్ డ్రాప్ లు మాత్రమే వినియోగించాలన్నారు.

తూర్పు కాపులు ఎక్కడున్నా ఒబిసి సర్టిఫికెట్ ఇవ్వాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్‌లో తూర్పు కాపులు ఎక్కడున్నా వారికి ఒబిసి సర్టిఫికెట్ జారీ చేయాలని తూర్పు కాపు విద్య విజ్ఞాన అభివృద్ధి సంక్షేమ సంఘం నాయకులు కోరారు. మైగ్రేషన్ సర్టిఫికెట్ చూపిస్తే వారిని తూర్పు కాపులుగా గుర్తించి ఒబిసి సర్టిఫికెట్ ఇవ్వాలని సూచించారు. ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం కార్యదర్శి మజ్జి రాంబాబు మాట్లాడారు. తూర్పు కాపులు అంటే విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకే పరిమితం చేయొద్దన్నారు. తూర్పు కాపులు ఉపాధి కోసం రాష్ట్రమంతా విస్తరించి ఉన్నారని తెలిపారు. ఆయా జిల్లాల్లో తహశీల్దార్లు మారిన ప్రతిసారీ ఒబిసి సర్టిఫికెట్ కోసం ఇబ్బందులు తలెత్తుతున్నాయని విచారం వ్యక్తం చేశారు. పర్మినెంట్ సర్టిఫికెట్ కోసం కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడిని ఇతర ఎంపీలను కలిసి విన్నవిస్తామని తెలిపారు. ఒబిసి సర్టిఫికెట్ జారీలో ఇబ్బందులు తొలగిపోవాలంటే కేంద్రం దీనిపై జిఒ జారీ చేయాలని కోరతామన్నారు. ఈ సమవేశంలో సంఘం నాయకులు చింతా జోగినాయుడు, పోలాకి పరమేష్, రుంకాని విజయ్, శనపతి సత్తిబాబు, అగురు ధన్‌రాజ్, మీసాల నాగమణి తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ముప్పాళ్ల సుబ్బారావు, వీరేంద్రనాథ్ తదితరులు

ఆస్రా జాతీయ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

అడ్వకేట్స్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ ఎవేర్నెస్(ఆస్రా) ఆరవ నేషనల్ సమిట్ పోస్టర్‌ను రాజమహేంద్రవరంలో స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ ముప్పాళ్ల సుబ్బారావు, రాజమండ్రి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తవ్వల వీరేంద్రనాథ్, వినియోగదారుల హక్కుల ఫారం ప్రెసిడెంట్ సత్యప్రసాద్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫౌండర్ ఛీఫ్ పాట్రన్ హబీబ్ సుల్తాన్ అలీ మాట్లాడారు. తమ సంస్థ ఆరవ జాతీయ సదస్సు ఈ ఏడాది బెంగళూరులో నిర్వహిస్తామన్నారు. దేశంలోని 10 రాష్ట్రాల్లో తమ సంస్థ విస్తరించి ఉందన్నారు.ముప్పాళ్ల సుబ్బారావు, కన్స్యూమర్ ఫోరం ప్రెసిడెంట్ సత్య ప్రసాద్ ఆస్రా సేవలను అభినందించారు. ప్రజలకు మరింత చేరువుగా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర లీగల్ కో-ఆర్డినేటర్ రామలింగారెడ్డి మాట్లాడుతూ సంస్థ నేటి వరకూ 275 కేసులను ఫైల్ చేసిందన్నారు. 2వేల అవేర్నెస్ క్యాంపులు కండక్ట్ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రావినూతల వాసు, కాశి శ్రీనివాసరావు, మాకే ప్రకాష్, జె.విజయలక్ష్మి, దీపారాణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

పేకాడుతున్న పలువురు అరెస్ట్

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం, గొల్లప్రోలు

ఎస్.యానాంలో పేకాట శిబిరంపై శుక్రవారం ఎస్ఐ సిహెచ్.రాజేష్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఆకస్మికంగా దాడి చేశారు. ఈ దాడిలో పేకాడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.32,690 స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రాజేష్ తెలిపారు.

గొల్లప్రోలు చెందుర్తిలో పేకాడుతున్న నలుగురిని అరెస్ట్ చేసి రూ.42 వేలు నగదు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు. ఈ దాడుల్లో అమ్మిరాజు, గోవిందు సిబ్బంది పాల్గొన్నారు

పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - ముమ్మిడివరం, కోటనందూరు

ఒక వ్యక్తి ఇంటిలో అక్రమంగా నిల్వ చేసిన పిడిఎస్ బియ్యాన్ని శుక్రవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాలు ఇవి.. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని మహిపాల చెరువుకు చెందిన కాళ్లకూరి రాంబాబు తన ఇంట్లో పది బస్తాల పిడిఎస్ బియ్యం నిల్వ చేసినట్లు పక్కా సమాచారం రావడంతో దాడి చేసి ఆ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. ఈ మేరకు రాంబాబు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.జ్వాలా సాగర్ తెలిపారు.

కోటనందూరు తుని రూరల్ కొలిమేరులో 25 టన్నుల పిడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్టు సివిల్ సప్లై అధికారి రాజు, తుని రూరల్ ఎస్ఐ కృష్ణమాచార్యులు తెలిపారు. గ్రామ సరిహద్దులోని కోళ్ల ఫారంలో దాచిపెట్టిన 500 బియ్యం మూటలను గుర్తించారు. ఈ తనిఖీల్లో విఆర్ఒలు శివరామకృష్ణ, రాంబాబు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు సస్పెన్షన్

ప్రజాశక్తి ముమ్మిడివరం

పోక్సో కేసు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేస్తు శుక్రవారం ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం భాషా ఒక ప్రకటనలో తెలిపారు. పి.గన్నవరం మండలం నాగుల్లంక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల్లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడు(ఎంటిఎస్)గా పిండి శ్రీనివాస్ పనిచేస్తున్నాడు. ఈ నెల 4న పాఠశాలలో బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లుగా వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఉపాధ్యాయుడి శ్రీనివాస్‌పై పోక్సో కేసు నమోదైంది. ఈ మేరకు ఎంఇఒ ఇచ్చిన నివేదిక మేరకు ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌ను విధుల నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు డిఇఒ తెలిపారు.

ఎరువుల దుకాణాలపై కేసు

ప్రజాశక్తి-శంఖవరం

మండల కేంద్రంలో నిబంధనలు పాటించని రెండు ఎరువుల దుకాణాలపై కేసులు నమోదు అయ్యాయి. శుక్రవారం రీజనల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఎం.స్నేహిత ఆధ్వర్యాన విజిలెన్స్ అధికారులు, వ్యవసాయ శాఖ, లీగల్ మెట్రాలజీ అధికారులు రెండు విత్తనాల షాపుల్లో తనిఖీలు చేపట్టారు. ఇందు ఆగ్రో ఏజెన్సీలో తనిఖీ చేయగా, రిజిస్టర్ ప్రకారం ఉన్న నిల్వలకు వ్యత్యాసాన్ని గుర్తించారు. దీంతో షాపు యజమానిపై 6-ఎ కేసు నమోదు చేశారు. సుమారు రూ.1,34,213 విలువైన 11.020 మెట్రిక్ టన్నుల ఎరువులను సీజ్ చేశారు. పారామెక్స్ క్రిమిసంహారక ప్యాకేజీలపై యూనిట్ విక్రయ ధర లేనందున శివచెమ్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్‌పై కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో అధికారులు వెంకట నాగ రాజు, నవీన్ కుమార్, వీరబాబు, కిషోర్ పాల్గొన్నారు.

400 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని సూరంపాలెంలో శుక్రవారం నిర్వహించిన దాడుల్లో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ అర్జునరావు తెలిపారు. ఈ దాడులకు సంబంధించి ఒకరిపై కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐలు చిట్టిబాబు, ప్రసాదరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదానికి గురైన దానిమ్మ లోడు వ్యాన్

వేర్వేరు ప్రమాదాల్లో వ్యక్తి మృతి

ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-నల్లజర్ల

నల్లజర్ల మండలం దూబచర్ల వద్ద 16 నెంబరు జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రెండు వేర్వేరు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందగా ఇద్దరికీ స్వల్ప గాయాలయ్యాయి నల్లజర్ల ఎస్ఐ సోమరాజు తెలిపిన వివరాల మేరకు అనంతపురం నుంచి రాజమహేంద్రవరానికి దానిమ్మకాయల లోడుతో బొలెరో వ్యాన్ బయలు దేరింది. దూబచర్ల వద్దకు వచ్చేసరికి అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొంది. రోడ్డు అవతలి వైపున కొవ్వూరు నుంచి ఏలూరు వైపు వెళుతున్న ఇసుక లారీని ఢీకొంది. వ్యాన్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు.ా మరో ప్రమాదంలో లారీను కారు వెనుక నుండి ఢీకొట్టడంతో కారులోని ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని ఏలూరు ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసులు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

రెవెన్యూ సదస్సులు వాయిదా

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండలంలో 6 తేదీ నుంచి జరగాల్సిన రెవెన్యూ సదస్సులు ఎన్నికల కోడ్ ఉన్నందున వాయిదా పడ్డాయని తహశీల్దార్ ఎం.మెరికమ్మ తెలిపారు. ఈ సదస్సులు ఈ నెల 10వ తేదీ నుంచి 23వ తేదీ వరకు జరుగుతాయ్యని తెలిపారు. 10న దారవరం, 11న బ్రాహ్మణగూడెం, 12న ఎస్.ముప్పవరం, 13న ఊనగట్ల, 16న చిక్కాల, 17న చాగల్లు, 18న నేలటూరు, 19న మల్లవరం, 20న మార్కొండపాడు, 21న కలవలపల్లి, 23న నందిగంపాడు గ్రామాల్లో సదస్సులు జరుగుతాయన్నారు.

ప్రభుత్వ స్థలం ఆక్రమణ

ప్రజాశక్తి - గోపాలపురం

గుడ్డిగూడెం గ్రామంలో జగనన్న లే-అవుట్ కాలనీలో ప్రజా అవసరాలకు ఉంచిన సిపి ల్యాండ్‌ను, అదే కాలనీలో ఓ వీధిని ఆక్రమణ దారులు ఆక్రమించుకున్నారు.

దారిని ఆక్రమించి కట్టిన గోడ

అయినా రెవెన్యూ, పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదంటూ గ్రామస్తులు చెబుతున్నారు. గుడ్డిగూడెం గ్రామస్తులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో గ్రామంలో 235/5 భూమిలో సుమారు 36 స్థలాలు పేదలకు జగనన్న లేఔట్‌లో పట్టాలు అందించారన్నారు. అక్కడే కమ్యూనిటీకి సంబంధించి ప్రజా అవసరాల నిమిత్తం సుమారు మూడు సెంట్లలో సిపి ల్యాండ్‌ను ఏర్పాటు చేశారు. ఈ స్థలంలో రెండు అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. దీనిపై స్థానికులు సంబంధిత విఆర్ఒకు, పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. కాని నేటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు తెలిపారు. అదే జగనన్న లేఔట్ కాలనీలో ఒక వీధిని సైతం వారు ఆక్రమించుకున్నారని తెలిపారు. ఆరు నెలల క్రితం దారి మధ్యలో గోడ ఏర్పాటు చేశారని, అయినా వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు.

సిపి ల్యాండ్‌లో నిర్మాణం

ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

దీనిపై గుడ్డిగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి బి.రత్నం ను వివరణ కోరగా జగనన్న లేఔట్‌లో ఒక వీధి ఆక్రమణ గురైనట్లు, అక్కడే సిపి ల్యాండ్‌లో రెండు అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నట్లు స్థానికుల నుంచి ఫిర్యాదు వచ్చిందన్నారు. దీనిపై విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటామని అని తెలిపారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లాలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సంబంధిత అధికారులతో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. డిసెంబర్ 10, 11 తేదీల్లో ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లతో సమావేశన్ని నిర్వహించనున్నారని తెలిపారు. ఆ మేరకు జిల్లాలో శాఖల వారీగా చేపట్టిన పనులను, పూర్తయిన పనుల ఫొటోలను అందించాలన్నారు. జిల్లాలో వివిధ సంస్థల భాగస్వామ్యంతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి తీరుపై సమీక్షించారు. ఈనెల మూడో వారంలో దిశ సమావేశం నిర్వహిస్తామన్నారు. దీనికి సంబంధించి అధికారులు కార్యాచరణ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలన్నారు. సిఎస్ఆర్ పనుల్లో భాగంగా అసాగో ఇండస్ట్రీస్ గోకవరం సౌజన్యంతో రాజమహేంద్రవరం గిరిజన సంక్షేమ పిఎంఎస్ వసతి గృహాన్ని రూ.8 లక్షలతో అభివృద్ధి చేశామన్నారు. భలభద్రపురం గ్రాసం ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ సౌజన్యంతో రు.22లక్షలతో చేపట్టనున్న గిరిజన సంక్షేమ పిఎంఎస్ బాలుర వసతిగృహం పనులను త్వరలో ప్రారంభిస్తామన్నారు. సర్వరాయ సుగర్స్ బాట్లింగ్ యూనిట్

సమీక్షా సమాఇవేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

సౌజన్యంతో రూ.2లక్షలతో కడియం బిసి బాలుర వసతిగృహ భవనం పనులను పూర్తి చేశామన్నారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఎల్.అప్పలకొండ, డిఆర్‌డిఎ పీడీ ఎన్‌వివిఎస్.మూర్తి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎం.సందీప్, బిసి సంక్షేమ శాఖ అధికారి సిహెచ్.రమేష్, జిల్లా పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్‌కుమార్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడి

ప్రజాశక్తి-కడియం

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడి సాధించొచ్చని, అలాగే సంపూర్ణ ఆరోగ్యం పొందొచ్చని జిల్లా అధికారి బి.తాతారావు అన్నారు. కడియం మండలం మాధవరాయుడుపాలెంలో ఉండమట్ల వెంకట రామారావు, కొండేపూడి రత్నరాజులకు చెందిన ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను ఉభయ గోదావరి జిల్లాల సేంద్రీయ వ్యవసాయ సిబ్బంది శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు అధిక మోతాదులో ఎరువులు, క్రిమిసంహారక మందులు పిచికారీని నియంత్రించాలన్నారు. వాటి వల్ల దిగుబడులు తగ్గి నేల పాడవుతుందన్నారు. రసాయన రహిత ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, సేంద్రియ పద్ధతి ద్వారా రైతులు అధిక దిగుబడులు పొందడంతో పాటుగా భూసారాన్ని పెంచి ప్రకృతిని కాపాడొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ అధికారి మహ్మద్ వలి, జిల్లా ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ వరలక్ష్మి, రామకృష్ణ, సిబ్బంది ముత్యాలు,

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

రమణ, సుధా, ప్రసాద్, దొరబాబు, రత్నరాజు, రత్నబాబు, దుర్గాప్రకాష్, నాగదేవి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు రగ్గుల పంపిణీ

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

శీతాకాలంలో రోడ్డు పక్కనే పడుకునే నిరాశ్రయులకు స్వర్ణాంధ్ర సేవా సంస్థ రగ్గులు పంపిణీ చేసింది. శుక్రవారం సాయంత్రం స్థానిక కంబలచెరువు జంక్షన్ నుంచి గోకవరం బస్టాండ్, మున్సిపల్ కార్యాలయం, పుష్కర్ ఘాట్ వరకు రోడ్డుకిరువైపులా ఉన్న నిరాశ్రయులు సుమారు 300 మందికి రగ్గులు పంపిణీ చేసినట్లు స్వర్ణాంధ్ర ముఖ్య నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు తెలిపారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సేవకులతో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఎనిమిది ఏళ్లుగా ఏటా శీతాకాలంలో ఈ సేవాకార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆర్థిక సమస్యలు, సరైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరకక, రాజమండ్రి నగరంలో సుమారు 500 పైబడి నిరాశ్రయులు ఉన్నారన్నారు. మొబైల్ అన్నదాన సేవ ద్వారా సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రతిరోజు సుమారు 500 మందికి ప్రభుత్వాసుపత్రి, పుష్కర్ ఘాట్ వద్ద ఉచిత అన్నదానాన్ని పంపిణీ

నిరాశ్రుయులకు రగ్గులు అందజేస్తున్న రాంబాబు

చేస్తున్నట్టు రాంబాబు తెలిపారు.స్వర్ణాంధ్ర సేవలకు సహకరిస్తున్న నగర ప్రజానీకానికి దాతలకు రాంబాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర మేనేజర్ వై.హరికష్ణ, జి.కొండలరావు, పి.హరిప్రసాద్, జి.మీరాకుమారి, పి.ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్య షష్టికి ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయాలు శనివారం నాటి షష్టి ఉత్సవాలకు ముస్తాబయ్యాయి. మండలంలో ఉత్సవాలకు ప్రసిద్ధిగాంచిన ఉండ్రాజవరంతో పాటు వేలివెన్ను, దమ్మెన్ను, సత్యవాడ, చివటం, సూర్యారావు పాలెం, పాలంగి తదితర గ్రామాల్లో ఆలయ కమిటీలు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేశాయి. ఉండ్రాజవరం శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం రాత్రి నుంచి కళ్యాణ ఉత్సవాలు ప్రారంభమవుతాయని ఈ మేరకు ఏర్పాట్లు పూర్తి చేశామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నామని సత్యవాడ పంచాయతీ కార్యదర్శి జి.ప్రసాద్‌రావు తెలిపారు.

కొరుకొండ :కోరుకొండ శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి ఉత్సవాలు శుక్రవారం నుంచి ఘనంగా ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు షష్టి కమిటీ అధ్యక్షులు ఉల్లి బుజ్జిబాబు తెలిపారు. 12వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ఆలయం వద్ద కూడా భారీ ఎత్తున విద్యుత్ దీపాలంకరణ చేపట్టారు.

పాస్ పోర్టు పడిపోయినది

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, కొత్తపేట గ్రామానికి చెందిన కుంపట్ల ఆనంద రావు గారి కుమారుడు చిరు సత్య శ్రీహరి శ్రీరామ్ అను నేను **ది.20-08-2024** సం॥రం॥ తేదీన నా పాసుకోర్టును **నెం.L6553972** తీసుకుని కొత్తపేట సెంటరులో పాస్ పోర్టు ఆన్లైన్ చేయించుటకు జిరాక్సు తీయించి ఇంటికి వెళ్ళుచున్న సమయంలో నా పాస్ పోర్ట్ ఒరిజినల్ ఎక్కడో పడిపోయినది. నా పాస్ పోర్టు కొరకు చుట్టు ప్రక్కల అంతా వెతికిన దొరకలేదు. దొరికిన యెడల క్రింది అడ్రస్‌కు ఇవ్వగలరు.

కుంపట్ల చిరు సత్య శ్రీ హరి శ్రీరామ్
కొత్తపేట గ్రామం కొత్తపేట మండలం
డా॥బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 9493955371

రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

ప్రజాశక్తి-కాకినాడ

భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి అన్ని వర్గాలూ ఐక్యం కావాలని, భారత రాజ్యాంగాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసి దేశంలోనే సకల జనులకు ఆ ఫలాలు అందించడమే డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌కు ఇచ్చే ఘన నివాళి అని ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్, బుద్ధ విహార్ అధ్యక్షుడు డాక్టర్ కె.బాబ్జీ అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కాకినాడ అంబేద్కర్ భవన్‌లో భారత రాజ్యాంగం విశిష్టత అనే అంశంపై శుక్రవారం సదస్సు నిర్వహించారు. సామాజిక న్యాయ సాధన సమితి అధ్యక్షురాలు డాక్టర్ భానుమతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలువురు ప్రముఖులు హాజరై ప్రసంగించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ కె.బాబ్జి మాట్లాడుతూ అంబేద్కర్ తన కుటుంబాన్ని జీవితాన్ని త్యాగం చేసి ఈ దేశానికి చేసిన సేవలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సత్య స్కాన్ అధినేత డాక్టర్ కాదా వెంకటరమణ మాట్లాడుతూ అంబేద్కర్ అందరు వాడు అని కొందరు వాడు కాదని చెప్పారు. ఈ దేశంలోనే బహుజనులను కలవనీయకుండా రాజ్యాధికారానికి దూరం చేసి కొన్ని పార్టీలు పబ్బం గడుపుకుంటున్నాయని అందరూ సమైక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. సీనియర్ అడ్వకేట్ జవహర్ అలీ మాట్లాడుతూ పాలకులు రాజ్యాంగాన్ని ఉల్లంఘించి మైనారిటీ బహుజనులను వివక్షకు గురి చేస్తున్నారని ఈ పరిస్థితిని గమనించి బడుగు బలహీన మైనార్టీ వర్గాలు ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ మలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి ఒక చారిత్రక నేపథ్యం ఒక తాత్విక పునాది ఉందని తెలిపారు. ఐదు వేల సంవత్సరాల సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో విశేషమైన మార్పులకు రాజ్యాంగం ఒక దిక్సూచి అన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దడాల సుబ్బారావు, బామ్ షెఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాముడు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ సూచించిన సామాజిక న్యాయం లౌకిక విధానాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దీనిని ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపు ఇచ్చారు. బిజెపి ప్రభుత్వం నేడు రిజర్వేషన్లను పూర్తిస్థాయిలో ఎత్తివేసే ప్రక్రియను ప్రారంభించాలని చూస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయ సాధన సమితి, అంబేద్కర్ బుద్ధ విహార్ నాయకులు పలువురు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

శ్రీ సంఘమిత్రకు రెండోసారి ఎక్సలెన్స్ అవార్డు

ప్రజాశక్తి - నల్లజర్ల

బ్రెయిన్ ఫీడ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో దూబచర్ల శ్రీ సంఘమిత్ర విద్యాలయకు 2024-25 నేషనల్ వైడ్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డును వరుసగా రెండవసారి గెలుచుకుంది. ఈ అవార్డును హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో, సర్వేపల్లి రాధాకష్ణ ఫంక్షన్ హాల్లో జరిగిన వేడుకలో, స్కూల్ డైరెక్టర్ అంబటి శ్రీనివాసరావు అందుకున్నారు. ఈ సందర్భంగా అంబటి శ్రీనివాసరావు మాట్లాడుతూ, విద్యారంగంలో ప్రత్యేకతను చాటుకుంటూ, విద్యార్థులకు సర్వాంగ అభివద్ధి కల్పించడంలో సంఘమిత్ర స్కూల్ చక్కటి పాత్ర పోషిస్తోందన్నారు. ఈ అవార్డు టీచర్లు, విద్యార్థులు, వారి తల్లిదండ్రుల సహకారంతో సాధ్యమైందన్నారు. భవిష్యత్తులో కూడా విద్యారంగంలో మరింత ఉన్నత శిఖరాలను చేరుకోవడమే తమ లక్ష్యమన్నారు. ఈ అవార్డు దేశవ్యాప్తంగా విద్యాసంస్థలకు ప్రేరణగా నిలుస్తుందని, విద్య ప్రాముఖ్యతను మరింతగా చాటిచెబుతుందన్నారు.

చెరువు సుందరీకరణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి - నల్లజర్ల

గోపాలపురం ఎంఎల్‌ఎ మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు నల్లజర్ల గ్రామంలో నల్ల-ఎర్ర చెరువు సుందరీకరణ పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. వాకింగ్ ట్రాక్‌తో పాటు పార్క్ సుందరీకరణ పనులు టిడిపి నాయకులు బేతిన దుర్గారావు ఆధ్వర్యంలో చేపట్టారు. శుక్రవారం ప్రారంభమయ్యాయి. వైసిపి హాయంలో ఈ పార్కు నిరాధరణకు గురైందన్నారు. ఈ కార్యక్రమంలో ఘంటా తరుణ్, మండల తెలుగుయువత ఉపాధ్యక్షులు సవలం రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

'రైతులను దగా చేస్తున్న కూటమి ప్రభుత్వం'

కోటనందూరు : కూటమి ప్రభుత్వం రైతులను దగా చేస్తోందని మాజీ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. తుని పట్టణంలో శుక్రవారం బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ధాన్యం మద్దతు ధర రూ.1400 ప్రకటించిందని, వైసిపి పాలనలో బస్తా ధాన్యంకు రూ.2400 మద్దతుధర ప్రకటించినట్టు తెలిపారు. చంద్రబాబు ధాన్యం ధర రైతులకు ఘనంగా తగ్గించిందని, మంత్రి నాదెండ్ల మనోహర్ చంద్రబాబును తప్పుపట్టారని అన్నారు. కూటమి ప్రభుత్వం దళితులను బిసిలను ఎదగనీయకుండా అక్రమ కేసులు బనాయిచి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. తాను సెజ్ భూములను కబ్జా చేసినట్టు యనమల రామకృష్ణుడు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని చెప్పారు. రైతుల దగ్గర నుండి వారి ఇష్టపూర్వకంగా భూమిని కొనుగోలు చేయడం ఆక్రమణ ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో దెబ్బ శ్రీను, పోతల లక్ష్మణ్, లగుడు శ్రీనివాస్, రాయి మేరీ అవినాష్, జగటాల వీరబాబు, ఇతరులు పాల్గొన్నారు.

ప్రకటన

మా క్లయింటు తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, ఆర్యాపురం, సత్యనారాయణస్వామి గుడి వీధి, లంక అప్పారావు భవన్, డోర్ నెం. 12-22-60రు **(లేటు) లంక అప్పారావు గారి కుమారుడు లంక శ్రీనివాస చక్రవర్తి గారు** యిచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా-

మా క్లయింటు చోడిశెట్టి రాంబాబు గారు **ది. 31-12-2016 సం॥రం** తేదీని **బొమ్మాళి శ్రీనివాసరావు** గారి వల్ల శ్రీ రాజమండ్రి జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం **దస్తావేజు నెం. 71/2017రుగా** రిజిష్టరు కాబడిన స్వాధీన క్రయ అగ్రిమెంటుతో కూడిన జనరల్ పవరాఫ్ అటార్నీ రీత్యా క్రయం పొందిన ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని క్రయం పొందగోరియుండగా, సదరు **చోడిశెట్టి రాంబాబు** గారు షెడ్యూలు ఆస్తి వారి సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములలో కలదనిన్నీ మరియు నిర్వివాద నిష్పేచీ ఆస్తి అనిన్నీ మా క్లయింటు తెలియజేసినారు. కాగా షెడ్యూలు ఆస్తికి సంబంధించిన **లింకు క్రయ దస్తావేజు నెం. 1663/2016రు** దస్తావేజు జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా మార్గ మధ్యమంలో దివి. 26-08-2024వ తేదీన రాజమండ్రి కోటిపల్లి బస్టాండ్ వద్ద పోయినందున ది. 30-08-2024 సం॥రం తేదీని ఆంధ్రజ్యోతి తూర్పుగోదావరి జిల్లా ఎడిషన్ నందున్నూ పేపర్ పబ్లికేషన్ ప్రచురించి, సదరు దస్తావేజు పోయినట్లుగా రాజమహేంద్రవరం అర్బన్ 2వ పట్టణపు పోలీస్ స్టేషన్ వారి నుండి నాన్ ట్రేసబుల్ సర్టిఫికెట్‌న్నూ దివి. 31-08-2024వ తేదీన పొందియున్నారు. కావున దిగువ షెడ్యూలు ఆస్తిపై ఎవరికైననూ ఏవిధమైన లావాదేవీలు / క్లయిములు ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన వారం రోజులలో లిఖితపూర్వకముగా తగిన ఆధారములతో మాకు తెలియజేయవలెను. లేని యెడల ఏవిధమైన లావాదేవీలు / క్లయిములు లేవని భావించబడును. ఏడు రోజుల తరువాత వచ్చు క్లయిములు మా క్లయింటును బైండు చేయవు.

<u>షెడ్యూలు:</u> తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో చేరి దర్మిలా కోరుకొండ సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో చేరిన, కోరుకొండ మండలం, కాపవరం గ్రామపంచాయతీకి చెందిన కాపవరం గ్రామం తాలూకు జిరాయితీ మెరక రి.స. నెం. 357/2రు పూరా య. 0.94ట్లున్నూ, రి.స. నెం. 382/1రు పూరా య. 3.89ట్లున్నూ వెరశి రెండు నెంబర్లు తాలూకు య. 4.83 ట్లు భూమిని 'శ్రీరామాంజనేయ టౌన్‌షిప్' అను పేరుతో లే-అవుట్ చేయించి ది రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, రాజమండ్రి వారిచే C.No. 1755/2013/ R1, L.P. No. 120/2013/R రుగా అప్రూవ్ చేయించిన ప్లాను దాఖలా ప్లాటులలో ప్లాటు నెం. 34రు చ॥గ॥ 337.33లుకు హద్దులు, కొలతలు.

తూర్పు: ఇతరుల తాలూకు స్థలం - అ. 74.1లు. **దక్షిణం:** అ. 33-0లు వెడల్పు గల లే-అవుట్ రోడ్డు - అ. 62.0లు. **పడమర:** ప్లాట్ నెం. 35 స్థలం - అ. 66.0లు. **ఉత్తరం:** ప్లాట్ నెం. 37 స్థలం - అ. 30.0లు. *ఈ హద్దుల మధ్య చ॥గ॥ 337.33లు = 282.04 చ॥మీ॥ అందలి సర్వం ఈజ్‌మెంటు హక్కులతో సహా.*

<u>*నా క్లయింటు లంక శ్రీనివాస చక్రవర్తి, సెల్: 92478 64848*</u>

అల్లంకి రఘురామ్, అడ్వకేట్
రాజమహేంద్రవరం — డో.నెం. 28-4-23, జాంపేట, పెద్దవీధి
ది.06-12-24 — రాజమహేంద్రవరం - 533103, సెల్: 92474 65589

యానాం వార్తలు

విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీ

స్థానిక ఎస్‌టిపిపి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు శుక్రవారం పుదుచ్చేరి ప్రభుత్వం ద్వారా ఉచిత లాప్టాప్ లను స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ నేటి యువత టెక్నాలజీని సద్వినియోగం పరుచుకుని నైపుణ్యాలతో కూడిన విద్యను అభ్యసించాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి పరిపాలనాధికారి చంద్రశేఖర్, విద్యాశాఖ అధికారి పి ఎల్ ప్రవీణ్, వైస్ ప్రిన్సిపల్ జి రత్నప్రభ, పివీఎస్ ప్రకాష్,ఎ రామలింగేశ్వరావు, కళాశాల స్టాఫ్ పాల్గొన్నారు.

పచ్చదనం పరిశుభ్రత అందరి బాధ్యత

పచ్చదనం పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని రీజెన్సీ విద్యాసంస్థల వ్యవస్థాపకులు చైర్మన్ డాక్టర్ జి ఎన్ నాయుడు అన్నారు.యానాం పర్యటనలో భాగంగా శుక్రవారం రీజెన్సీ పాఠశాల, కళాశాలలను ఆయన సందర్శించి విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. విద్యా సంస్థల ప్రాంగణంలో పరిశుభ్రత ఆహ్లాదకరమైన వాతావరనాన్ని చూసి సంస్థ ప్రారంభం నుండి అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ప్రసంశించారు. అనంతరం విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగించారు. నేటి సమాజభవిష్యత్తు విద్యార్థులు చేతుల్లో ఉందని ప్రతి విద్యార్థి మంచి క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్యను అవలంబించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ వి ఎస్ ఎస్ వి ప్రసాదరావు,కళాశాల ప్రిన్సిపల్ మార్తాండ ప్రసాద్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

మంచినీటి చెరువుల పరిశీలన

ప్రజల ఫిర్యాదుల మేరకు నియోజకవర్గంలో ఉన్న మంచినీటి చెరువులను ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కష్ణారావు సంబంధిత అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. నల్లచెరువు చుట్టూ విపరీతంగా పెరిగిన మొక్కలను తొలగించాలని వాటి వల్ల నీరు కలుషితం అవుతుందన్నారు. తక్షణమే టెండర్లకు పిలవాలన్నారు. అదేవిధంగా ఇండ్ల నుండి వచ్చే మురికి నీరు మంచినీటి కాలంలోకి వదులుతున్నారని ఆ నీరు కలవకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా జనవరిలో జరగబోయే ఫ్లవర్ షో కి సంబంధించి స్థానిక బొటానికల్ గార్డెన్లో అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ సిద్ధం చేస్తున్న వివిధ రకాల మొక్కలను ఆయన పరిశీలించారు. మరింత ఆకర్షణీయంగా ఉండేందుకు 30 వేల మొక్కలను సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మొక్కలు పెంచేందుకు బొటానికల్ గార్డెన్ వెనుక ఉన్న స్థలాన్ని కేటాయించి, భూమి పూజ చేసేలా ముఖ్యమంత్రి,గవర్నర్ తో మాట్లాడతారని తెలిపారు.

అంబేద్కర్‌కు ఘన నివాళి

భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డా.బి.ఆర్. అంబేద్కర్ 68 వ వర్ధంతిని సమాచార శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పాత బస్టాండ్, అంబేద్కర్ విజ్ఞాన భవన్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కష్ణారావు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రాంతీయ పరిపాలనాధికారి చంద్ర శేఖరన్, మునిసిపల్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ, పిడబ్ల్యుడి ఎఇ కాళ్ల నాగరాజు, జెఇ భాస్కర్ పాల్గొన్నారు.

UMA EDUCATIONAL & TECHNICAL SOCIETY
COLLEGE OF SPECIAL EDUCATION
(Recognized by RCI, New Delhi, Affiliated by Adikavi Nannayya University)
Uma Manovikas Nagar, Vakalapudi, KAKINADA - 533 005.
Ph.No.0884-3560844, 9491220349, 9440119828

<u>ADMISSION B.ED.SE(ID) "B" CATEGORY & "A" CATEGORY SPOT SEATS</u>

Applications are invited from the eligible candidates for B.Ed. Special Education (ID) Course under Management Quota & Spot Admission for the year 2024-25.
College Status : Non-Minority
Intake : 30

<u>College Vacancy Position</u>
Category A Left over Seats (Spot) : 6 + 3 (EWS)
Category B Management Quota : 7
Eligibility: Bachelor Degree or P.G. with 50% Marks for OC, 40% Marks for BC, SC, ST with or without Ed.Cet-2024.
Photo Copies: SSC, Intermediate Marks, Degree or PG Marks Lists, O.D.s, Study Certificates and Caste Certificates, TC should be submitted to the College Office by personally between 10 AM to 4 PM on or before 13-12-2024.

- S.P. Reddy, Executive Director and Correspondent

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

<u>I.P.No. 37/2024</u>

Between:-
Dangeti Veera Rama AnjaneyuluS/o Dangeti Venkateswararo, A.C.Gardens Rajahmundry. District: EastGodavari
...Petitioner

And

1. G Rama KrishnaS/o Not known, Age.46 years, High School Road, Peravaram, Atreyapuram Mnadal
2. Mallavarapu Veeravenakata Satyanarayana, S/o veerabadram, D.No 3-5, High School Road, Peravaram, Atreyapuram Mnadal.
3. Mallavarapu Durga Prasad, S/o Veerabadram, D.No 3-5, High School Road, Peravaram, Atreyapuram Mnadal.
4. Midde Srinivas, S/o not Known, Age.47 years, High School Road, Peravaram, Atreyapuram Mnadal.
5. Sadanala Srinivas, S/o Suryanarayana, Vadapalli, Atreyapuram Mandal
6. Challa Krishna, S/o Not Known,Age.56 years, Moddurlanka, Kovvur Mandal,
7. Matta Rama Krishna, Ugipalem, Velicheru, Kovvur Mandal,
8. Vijay, S/o Not Known, Age.45, Mestri, SC Colony, Peravaram,
9. Subbarao, S/o not Known, Age.45 years, Maddurlanka,Kovvur mandal,
10. GRK Oil Mill, Opp Sivalaym Peravaram,
11. Tickle Flood Technologies Pvt., Ltd., Danvaipet, Gandhipuram, Rajmahendravaram.
12. Murali Krishna Agencies, V. Ravikuma, D.No. 8/398, Vedireswaram Road, Ravulapalem.
13. Surya Agencies, Near Krishna Residency, Ravulapalem.
14. Simhadri Steels, & Cement, Ground NM Complex, D.No. 11-95, Aditrya Nagar, NH 16, Morampudi Centre, Rajahmundry
15. Vijay Trader, Srinivas, D.No. 4-460/2, Navabharat Nagar, Bommuru, Rajahmundry,
16. Sri Chowdary Agencies, V. Sudhakar, D.No. 80-1-4/3, Ward No. 29, Near White House, AVA Road, Rajahmundry
17. Vijaya Iron Company, D.No. 7-18-35, Bandaru Vaari Street, Near ICICI Bank, Tyagaraj Nagar, Rajahmundry.
18. Meera Traders, D.No. 79-2-9/3, Mandavalli Street, Beside SBI Bank, Tilak Road, Rajahmundry
19. Godavari Steels, Mullapudi Srinivas, D.No. 7-35, Samisrigudem, NIdadhavolu, West Goavari,
20. Thandrangi Rajesh, S/o Not Known, D.No. 10-164, Balaji Nagar, Venkatapuram Panchayati, Chataparru Road, Eluru,
21. Matta Ramesh, S/o Not Known Age.34years, Peravaram.
22. N Durga Rao, S/o not known, Peravaram,
23. Bombay Tailors, Pecheti Umamaheswararo, S/o Suryanarayana, D.No. 3-240/4, Mogatadakala Veedhi, Peravaram, Atreyapuram.
24. Anantha Lakshmi, W/o Apparao, D.No. 2-50, Venkannababu Gudi Veedhi, Atreyapuram, East Godavari. Yerravaram.
25. Burugupalli Suresh Kumar, S/o Narasimhamurthy, Age.45 years D.No. 3-169, Sivalayam Road, Peravaram, Atreyapuram.
26. Nekuri Chantibabu, Age.56 years S/o Nekuri Chittayya, D.No. 3-159, Indiranagar, Konkuduru, Bikkavolu Mandal.
27. Ramesh, @Cittila ramesh, So not known, Peravaram, Near Rai venkateswara rao House, Peravaram.
28. Dangeti Ramu, S/oNot Known Age.43 years, Opp Seet Shop, Peravaram.
29. Gopi, S/o Not known, Age.42 years, Maddurlanka, Kovvur Mandal
30. Annamanedi Pattabhi Ramayya, S/o Paparao, D.No. 16-162, Lakshmi Janardahn colony,, Dowlaiswaram,
31. Sridhar, S/o Not known, Opp Caton pet raod, Dowlaiswaram
32. Vemula Veeraju, S/o Not known Opp Canara bank, Rajvaram, Atreyapuram Manal,
33. Parvathi parmesh Cement shop, Opp HDFC Bank, Vemagiri, Kadiyam mandal,
...Respondents

పై గ్రందములో పిటీషనరు/డెటరు తనకు గల అప్పులు చెల్లించు శక్తి లేదని ఇన్సాల్వెంటుగా/దివాళాదారుగా డిక్లేరు చేయమని కోరుచూ పై పిటీషను దాఖలు చేసియున్నారు. కావున పైన తెలిపిన రెస్పాండెంటుకు గాని, ఎవరికైనా పై గ్రంధములో ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల ది. **10-12-2024** తేదీన పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని ప్లీడరు గారి ద్వారా గాని ఉదయం గం॥ **10.30** ని॥లకు హాజరై వారికి గల అభ్యంతరములు పై కోర్టు వారి ఎదుట మనవి చేసుకోవలెను. కావున ఎల్లరకు తెలియపర్చడమైనది.

రాజమండ్రి
05-12-2024

D.Md.అఫ్తాబ్
అడ్వకేట్, రాజమండ్రి